జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 4 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04




కన్నుల పండుగగా వెంకటేశ్వరుడి

## కళ్యాణ మహోత్సవం





- ☞ వర్షిత్ రెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల సీనియర్ల నిరసన
- ☞ అధిష్టానం పునరాలోచన చేయాలి డిమాండ్
- ☞ పార్టీని మోసం చేసి పదవి తీసుకోవడమేంటని సూటి ప్రశ్న
- ☞ అధ్యక్ష పదవి మార్పు జరిగే వరకు పార్టీ మెట్లు తొక్కమని శబదం
- ☞ విలేకరుల సమావేశంలో పలువురు బిజెపి సీనియర్ నాయకులు

# అధ్యక్ష పదవిపై...

# రచ్చకెక్కిన బీజేపీ లీడర్లు

నల్లగొండ జిల్లాలో బిజెపి అధ్యక్ష పదవి చిచ్చుపెట్టింది

నల్గొండ ప్రజా జ్యోతి ప్రతినిధి:

నల్లగొండ జిల్లాలో బిజెపి అధ్యక్ష పదవి చిచ్చుపెట్టింది. ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకోని పని చేస్తున్న వారిని కాదని, కనీస వయసు అర్హత కూడా లేని వ్యక్తికి జిల్లా పగ్గాలు అందించడం పై కమలం నేతలు గుర్రుమంటున్నారు. పార్టీలో అత్యంత జూనియర్, వయసు రిత్యా కూడా జిల్లా అధ్యక్షుడికి ఉండాల్సిన వయసు కూడా లేని వ్యక్తికి పదవి ఎలా ఇస్తారంటూ నల్లగొండ జిల్లా నేతలు రాష్ట్ర పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షునిగా గతంలో పనిచేసిన నాగం వర్షిత్ రెడ్డికే తిరిగి అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. ఈ విషయంపై జిల్లాలోని కమలం పార్టీ సీనియర్ నేతలు బగ్గుమంటున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి



వివరాలు 10లో..

నిడమానూరు,ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి): సాంకేతికాభివృద్ధి వినువీధుల్లో విహరిస్తున్న వేళ ప్రభుత్వ కార్యాలయాలు నేటికీ అందిపుచ్చుకోకపోవడం శోచనీయం. డిజిటల్ రంగంలో రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో ఉంచడమే లక్ష్యమని చెప్పడం తప్పా అమలు అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. ప్రస్తుత 5జీ కాలంలోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో 1జీ సేవలే అన్నట్లుగా పరిస్థితి కనిపిస్తోంది. పాలక వర్గాలు, అధికార యంత్రాంగాలు ఈ-పంచాయతీల ఊసే మరచిపోయాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రస్తుతం కొందరు అధికారులు, సిబ్బంది సమయపాలన లోపం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫేస్ ఐడీలు,

వివరాలు 9లో..

అమలుకు నోచుకోని..

# డిజిటలైజేషన్

-అటకెక్కిన ఈ పంచాయతీలు




గోదావరి జలాలకు కాల్వగండ్లతో

# రైతుల గోస


- జాడ లేని... ఇరిగేషన్ శాఖ అధికారులు. 3లో..



# వస్త్ర వ్యాపారంలో రాణించాలి







## -భద్రకాళి టెక్స్‌టైల్స్ ప్రారంభం
## - మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** వస్త్ర వ్యాపారంలో రాణించాలి అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై శాంసంగ్ ప్లాజా పక్కన ఏర్పాటు చేసిన భద్రకాళి టెక్స్ టైల్స్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రోప్రైటర్లు రామడుగు శ్రీనివాసరావు, రామినేని భాస్కరరావు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో సరసమైన ధరలకే బ్రాండెడ్ వస్త్రాలను అమ్ముతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెంపటి మధు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

- శరీరంలో జరిగే మార్పులను గమనించాలి
- క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది
- సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 4 అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ గంటా నాగమణి, డాక్టర్ జూకూరి సంజవ్ కుమార్ తో కలిసి న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి ముదరకముందే ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందని తెలిపారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ల గురించి వివరించారు. పురుషుల్లో ధూమపానం, మద్యపానం, పొగాకు, మత్తుపదార్థాలు వాడటం వ్యాయామం లేకపోవడం వంటి అలవాట్ల వలన క్యాన్సర్ మహమ్మారి సోకుతుందన్నారు. సరైన జీవనశైలితో జీవన విధానంలో మార్పులతో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కె. వి చలం, దొడ్డ శ్రీధర్, ఉయ్యాల నరసయ్య, మురళి, మోష, దావీద్, మంద వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గోడ పత్రిక ఆవిష్కరణ

***అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలి***

***ఫిబ్రవరి 7న లక్ష లిడప్పులు వెయ్యి గొంతులు***

***మహా ప్రదర్శన విజయవంతం లిచేయా: యాతాకుల రాజన్న మాదిగ***

***తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణలిపై లిసుప్రీంకోర్టు తీర్పును వెంటేనే అమలు చేయాలి***

***ఎమ్మార్పీఎస్‌లిఎం ఎస్ పి లినియోజకవర్గ ఇన్చార్జి***



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** జిల్లా అధికార ప్రతినిధి ఏపూరీ రాజు మాదిగలిఆధ్వర్యంలో హుజూర్నగర్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గోడపత్రికలు ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ మాదిగలు హాజరై మాట్లాడుతూ గౌరవ పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగేబోయే లక్ష డబ్బులు వేల గొంతుకలు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కానీ విని ఎరుగని రీతిలో హైదరాబాద్ నగరంలో జరిగే మహా సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయడం కోసం మాదిగ మరియు ఉప కులాల ప్రజలు డప్పు సంకనేసుకుని ఊరికి ఒక బస్సు తీసుకుని కోదాడ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని తెలియజేస్తూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ పై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మంత్రివర్గంలో తీర్మానం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, గంధం పాండు, చీమ శ్రీనివాస రావు, కర్ల కాంతారావు, ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు మాదిగ, బంక వెంకటరత్నం,ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, వి హెచ్ పిఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు మాదిగ, వి ఎఫ్ ఆర్ సిరాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలత చౌదరి, ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజుఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ ఎం ఎస్ పి, ఎం ఆర్ పి ఎస్ ఆరు మండలాల అధ్యక్షులు మిట్టగనుపుల మోషయ్య మాదిగ, లంజపల్లి శ్రీను మాదిగ, గుడిపాటి కనకయ్య మాదిగ, ములుగురి సైదులు మాదిగ, కొండపల్లి సూర్యప్రకాష్ మాదిగ, గద్దల అశోక్ మాదిగ, కొండపల్లి జాను మాదిగ, కొండపల్లి బిక్షం,ఎమ్మార్పీఎస్పట్టణ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు వల్లభట్ల వంశీ, కుడుముల వెంకట్, పిడమర్తి మధు, ఏపూరి పుల్లయ్య మాదిగలు పాల్గొన్నారు.

# మాదాక ద్రవ్యల అనార్థాలు
# రోడ్డు భద్రత పై కళజాత



**అడ్డగూడూర్ జనవరి 3(ప్రజా జ్యోతి)** అడ్డగూడూర్ మండల కేంద్రంలో సోమవారం నాడు యాదాద్రి భువనగిరి కలెక్టర్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యల వలన కలిగే అనర్దాలు రోడ్డు భద్రత పై కళాకారుల చే కళాజాత, ఆట పాట నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కళాకారులూ మాపల్లె శంకర్ రంగన్న బోనాల నరేందర్ మందుల కృష్ణ చరణ్ లింగస్వామి సురేష్ తేజ శంకర్ సిద్దు సంధ్య లావణ్య జ్యోతి సిస్టర్ జహంగీర్ కిట్టు పాల్గొన్నారు

## గ్రాండ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వీరే








**కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి):** కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ విజేతల పేర్లను సోమవారం సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ మీడియాకు వెల్లడించారు. ఈ గ్రాండ్ టెస్టులో ఆరు మండలాల నుంచి 95 మంది పదవ తరగతి విద్యార్థులు గ్రాండ్ టెస్ట్ లో పాల్గొన్నట్లుగా తెలిపారు. మొదటి బహుమతి జడ్పిహెచ్ఎస్ పాలవరం మట్టపల్లి పల్లవి, రెండవ బహుమతి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ మునగాల (నెమలిపురి కాలనీ) వల్లపు దాసు స్టాలిన్ , మూడవ బహుమతి జడ్. పి. హెచ్. ఎస్ నడిగూడెం షేక్ నజిమిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచినట్లుగా తెలిపారు. గ్రాండ్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించిన ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రఘు మాట్లాడుతూ... త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతుల అందజేయనున్నట్లు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు తెలిపారు.

## వసంత పంచమి సందర్భంగా సరస్వతీ పూజలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):** సరస్వతి మాత ఆవిర్భావ దినోత్సవం (వసంత పంచమి) సందర్భంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల,డిగ్రీ కళాశాల (మద్దిరాల) లో చదువుల తల్లి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు బ్రహ్మశ్రీ నెల్లుట్ల వెంకట్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్య యందు మంచి ఫలితాలను సాధించాలని ఆ సరస్వతి మాత ఆశీస్సులు అందరిపై కలగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్యాస్ లికై పానీపూరి బండి దగ్ధం



**తుంగతుర్తి,ఫిబ్రవరి 3, (ప్రజా జ్యోతి)బీ** గ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు చెలరేగి పానీపూరి బండి దగ్ధమైన ఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గిరిజన కుటుంబానికి చెందిన ఆంగోతు వీరన్న పానీపూరి బండి మెయిన్ రోడ్డుపై నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో పానీపూరి చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ నుంచి ఒక్కసారే గ్యాస్ లీక్ అవడంతో స్టౌవ్ బర్నాల్ నుండి మంటలు చెలరేగాయి. దీంతో పానీ పూరి బండి అగ్నికి ఆహుతి అయింది. ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## గోదావరి జలాలకు కాల్వగండ్లతో

# రైతుల గోస

**- జాడ లేని... ఇరిగేషన్ శాఖ అధికారులు.**



**తుంగతుర్తి,ఫిబ్రవరి 3,(ప్రజా జ్యోతి)** తుంగతుర్తి మండలానికి వారబంది పేరుతో కాలువల ద్వారా వస్తున్న ఎస్సారెస్పీ జలాలు... నేడు ఎవరికి బలం ఉంటుందో వారికి రాజ్యం లాగా... కొంతమంది రైతులు రామన్నగూడెం తండా నుండి బండ రామారం గుట్ట వరకు వచ్చే కాలువ రైతులు తమ భూములకు ఏకంగా కాల్వలు తీసుకోగా ...మరి కొంతమంది పెద్ద పెద్ద రాళ్లతో గండ్లు వేయడం కొంతమంది ఏకంగా కాలువని ఆక్రమించుకున్నారంటే పరిస్థితులు ఎంత దయనీయంగా మారిందో అర్థం కావచ్చు .బండ రామారం గ్రామ శివారులో ఉన్న భూములకు ఎస్సారెస్పీ జలాలు అందడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి, ఇస్తా రాజ్యాంగ ప్రవర్తిస్తున్న రైతులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు

## వసంత పంచమి సందర్భంగా సరస్వతీ దేవి పూజలు





**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):**సరస్వతి దేవి (వసంత పంచమి) సందర్భంగా సోమవారం ఆత్మకూర్ మండలం కేంద్రంలో బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో చదువుల తల్లి సరస్వతి దేవికి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం అదేవిధంగా విద్యార్థులకు ఆశీర్వచనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్య యందు మంచి ఫలితాలను సాధించాలని ఆ సరస్వతి దేవి ఆశీస్సులు అందరిపై కలగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిర్లింగాల మహా పడిపూజ



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)** మండలంలోని దంతూరు గ్రామంలో సోమవారం రోజున మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ గృహంలో శివ గురుస్వామి సుర్వీ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో 12 జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించి అనంతరం జ్యోతిర్లింగాలను వెలిగించారు. అలాగే శివ స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ గురు స్వాములు ఎర్ర అశోక్ గురుస్వామి బాలా చారి గురుస్వామి సురివి శివ గురుస్వామి సిద్ధగొని వెంకటేశం లింగస్వామి సైదులు గౌడ్ ఎర్ర కొండల్ గౌడ్ ఎర్ర శ్రీనివాస్ గౌడ్ భీమ గాని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- భారీ ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ మాదిగ జర్నలిస్టులు రాలి**




**తుంగతుర్తి, ఫిబ్రవరి 3, (ప్రజా జ్యోతి)** ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 7 న హైదరాబాద్ నడిబొడ్డున కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే వేల గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి మాదిగ జర్నలిస్టులు పిలుపునిచ్చారు. భారీ సాంస్కృతిక ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ తుంగతుర్తి మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా తో పాటు మాదిగ జర్నలిస్టులు మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఈ రోజున మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమానికి అన్ని కులాలు వివిధ పార్టీలో ప్రజాసంఘాలు కుల సంఘాలు సంఘీభావం తెలపడం చారిత్రాత్మకమన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి వర్గీకరణ చేయాలని కోరారు. ఈ భారీ ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ శంకరం డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండగడుపుల లక్ష్మణ్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు ఎల్లయ్య,పోతురాజు వెంకన్న, ఇరుగు సైదులు, తడకమల్ల రవికుమార్,వంగాల వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండగడుపుల శ్రీనివాస్, మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్, నియోజకవర్గ అధ్యక్షులు పోలేపాక వీరమల్లు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల అంబేద్కర్, నూతనకల్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరశురాం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్,పోలేపాక అంజయ్య,ఆకారపు సైదులు, ఆకారపు భాస్కర్,సామాజిక ఉద్యమ నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, కత్తుల నరేష్, మంగళపల్లి ఆనందరావు,కొండగడుపుల నవీన్, బొంకూరి నవీన్, లక్ష్మీకాంత్, రవిశంకర్,ఎవ ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హలో మాదిగ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**చింతలపాలెం ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చింతలపాలెం మండల కేంద్రంలో లక్ష డప్పులు – వేల గొంతులు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కనితి ప్రశాంత్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుపై ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులు – వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు చింతలపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రతి మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని సబ్బండ వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ప్రతి మాదిగ బిడ్డ డప్పు ను భుజాన వేసుకుని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుర్రి వినోద్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు చింత్రియాల రామారావు, అన్ని గ్రామాల అధ్యక్షులు, మాదిగ పెద్దలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాధి దేవత సరస్వతీ మాత

**-శ్రీ సరస్వతీ విద్యా నిలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):** జ్ఞానాన్ని,జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి విద్యను ప్రతిష్టను కవితా శక్తిని అందించే సకల విద్యాప్రదాయని సరస్వతీ మాత అని ఇంగ్లీష్ మీడియంలో పునర్ ప్రారంభమవుతున్న శ్రీ సరస్వతీ విద్యాలయం యాజమాన్య కమిటీ అధ్యక్షులు ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మాఘ శుద్ధ పంచమి రోజున వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని 2025–26 విద్యా సంవత్సరంలో ప్రారంభ కార్యక్రమంగా చిన్నారులకు 150 మందికి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్షరాభ్యాస కార్యక్రమం ముందు సరస్వతి మాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. సభాధ్యక్షులు, ప్రధాన వక్త కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశభక్తి,సంస్కృతి,నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసన ప్రక్రియలతో ఆటపాటలతో కూడిన నర్సరీ నుండి 5వ తరగతి వరకు పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన యాజమాన్య కమిటీ కార్యదర్శి యానాల వెంకటరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులకు పూర్వ విద్యార్థులకు,పూర్వ ఆచార్యులకు స్వాగతం పలుకుతూ అంకితభావంతో ప్రామాణికమైన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుండా రమేష్,కోశాధికారి కొత్త మల్లికార్జున్,విద్యా సలహా సభ్యులు పివి. లక్ష్మీనారాయణ,జ. హైమావతి,గజ్జల వెంకటరెడ్డి,సభ్యులు పర్వతం శ్రీధర్,పోటు శ్రీనివాస్,డాక్టర్ మురళీధర్ రెడ్డి,నరేంద్ర రావు, నాగవెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఉద్యోగి ఆత్మహత్యాయత్నం



**నడిగూడెం, ఫిబ్రవరి 3 ,ప్రజా జ్యోతి:** పురుగుల మందు తాగి ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో స్టాఫ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బీరవెల్లి సుధాకర్ రెడ్డి సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో స్టాఫ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బీరవల్లి సుధాకర్ రెడ్డి చెప్పిన వివరాలు మేరకు తనను గత ఆరు నెలలుగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తనను విధి నిర్వహణలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నా డ్యూటీని నన్ను చేయనీయకుండా తనపై చేస్తున్న ఒత్తిడి వల్లనే తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు తెలిపాడు. మెరుగైన వైద్యం కొరకు బాధితుడిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

**చైర్మన్ వివరణ:** పిఎసిఎస్ కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్న సుధాకర్ రెడ్డి పై నేను ఎలాంటి ఒత్తిడి చేయలేదని, కావాలని తనపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

# దొరికిన గురుకుల ఆరుగురు విద్యార్థులు

## - 10 గంటల్లోనే కేసును చేదించిన పోలీసులు

**కోదాడ టౌన్ ,జనవరి 3 ( ప్రజా జ్యోతి):** కనపడకుండా పోయిన ఆరుగురు గురుకుల విద్యార్థులను కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. కోదాడ మండలం దొరకుంట ఆవాస గ్రామమైన నెమలిపురి ఎస్సీ బాలురు గురుకుల పాఠశాల నుండి పదవ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆదివారం మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని పాఠశాల నిర్వహకులు ఆదివారం రాత్రి పోలీసులకు సమాచారం అందించారు. పాఠశాలకు చేరుకున్న రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తోటి విద్యార్థుల నుండి ఉపాధ్యాయుల నుండి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాత్రి నుండి పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించడంతో, విజయవాడ రైల్వే స్టేషన్ లో ఉన్నారని సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు సమాచారం అందిన నేపథ్యంలో చేరుకొని ఆరుగురు విద్యార్థులను పట్టుకొని స్టేషన్కు తీసుకువచ్చారు. పూర్తిస్థాయిలో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించినట్లుగా ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు పాఠశాల నుండి వెళ్లిపోవడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లుగా తెలిపారు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నాం...

**ప్రిన్సిపల్ ఝాన్సీ ..**




హాస్టల్లో ఉండేటటువంటి విద్యార్థులను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూనే ఉన్నాం. ఎవరిని మందలించలేదు. ఆరుగురు విద్యార్థులు అనుకొని బయటకు వెళ్లారు. వారు వెళ్ళిన దగ్గర నుంచి పోలీస్ కంప్లైంట్ చేసి పోలీసుల సహకారంతోటి అన్నిచోట్ల వెతుకుతూనే ఉన్నాం. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు విజయవాడలో ఉన్నారని తెలియడంతో పోలీసుల సహాయంతో వారిని అక్కడి నుంచి తీసుకొని వచ్చాం. మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం... ఇదిలా ఉండగా ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల తప్పేమీ లేదని మేమే అనుకొని అందరం కలిసి బయటకు వెళ్ళమంటూ విద్యార్థులు పేర్కొనడం గమనర్హం.

# విద్యాంజలి 2.0 పై అవగాహన సదస్సు



**నల్గొండ, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)** నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన విద్యాంజలి 2. 0 సంక్షేమ కార్యక్రమం పై సోమవారం గిరిజన హాస్టల్ వార్డెన్లతో అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, గిరిజన సంక్షేమ హాస్టళ్ల లో అనంత ఈ సొల్యూషన్ సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ విద్యాంజలి కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. విద్యాంజలి మేనేజర్ వెంకట్ మాట్లాడుతూ.. సబ్జెక్టు టీచర్లు, ఇంగ్లీష్, టీచర్లు, యోగ, కంప్యూటర్, కరాటే ట్రైనర్, అటెండర్, స్వీపర్లు, రాత్రి పగలు వాచ్ మెన్లు ఉంటారని ఇది అనంత ఈ సొల్యూషన్ వారి సౌజన్యం తో విద్యాంజలి 2. 0 అనే బృహత్తర కార్యక్రమం గిరిజన విద్యార్థులు ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డివి నాయక్, సీఈవో శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్ మధు కిరణ్, ఏవో పార్థసారథి, గిరిజన సంక్షేమ హాస్టల్ వార్డెన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను మించిన దైవం లేదు

**తుర్కపల్లి మండలం , ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )**

తల్లిదండ్రులను మించిన దైవం లేదని సహజ కవి మెరుగు వెంకట దాస్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో శ్రీ సత్య ప్రకాశానందగిరి స్వాముల వారి 23వ పుణ్య ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాహరోహణ, సత్య ప్రకాశానంద స్వాముల విగ్రహానికి అభిషేకాలు, గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామం, మాతృ పిత్రుల పూజ, మాతృ పితృ సేవ సంకల్పితులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కంటే మించిన దైవం తల్లిదండ్రులేనని అన్నారు. తల్లిదండ్రులను పూజించడం దేవుని పూజించడంతో కంటే ఎక్కువ అని అన్నారు? ఈ కలియుగంలో తల్లిదండ్రులను పూజించడం డాక్టర్ అంబటి చేన్న కిష్టయ్య విమల దంపతులు చేస్తున్న పూజలు సంతోషకరంగా ఉన్నాయని ,వీళ్లను ఆదర్శంగా తీసుకొని సమాజం మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కులకర్ణి రమాదేవి, గుడి గంటల రాములు, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహారెడ్డి,



వేదానంద స్వామి, యాదగిరి ,నిత్యానంద స్వామి, శోకం వేమన కృష్ణ ,మెరుగు సదానందం, గోధుమ కుంట పోచయ్య, డాక్టర్ శ్వేతా వినోద్, శ్రీలత విద్యాసాగర్, డాక్టర్ సునీత డాక్టర్ అరుణ సాగర్, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,సహజ కవులు, భక్త బృందం, సామాజికవేత్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలకల పంపిణీ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):** సరస్వతి దేవి ఆవిర్భావం,వసంత పంచమి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సరస్వతి దేవాలయంలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న 200 మంది చిన్నారులకు వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ పలకలు,బలపాలు, బిస్కెట్లు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో విశేషమైన వసంత పంచమి రోజున చిన్నారులకు పలకలు బలపాలు,బిస్కెట్లు, అరటిపండ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. చిన్నారులకు మూడు సంవత్సరములు నిండిన తర్వాత మొట్టమొదటిసారిగా చేసేది అక్షరాభ్యాసము అని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక చదువుల తల్లి సరస్వతి మాత ఆశీస్సులు చిన్నారులకు కలిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్టిక్ వి 104 ఏ క్యాబినెట్ సెక్రటరి బికుమళ్ళ కృష్ణ క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరినాథ్,రీజియన్ చైర్మన్ గుముడవెల్లి శ్యామ్ సుందర్,రీజియన్ సెక్రటరీ యామ సంతోష్ జోన్ చైర్మన్ మాడుగుల మణికంఠ సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశీ శ్రీ భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము,ఐఐసి ఆఫీసర్ రాచర్ల కమలాకర్,పోతుగంటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడిగా పిల్లలమర్రి శ్రీనివాసరావు**

**-ప్రధాన కార్యదర్శిగా షేక్ జానీపాషా**





**హుజూర్ నగర్ ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** ఐజేయు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం పట్టణంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) కార్యాలయంలో హుజూర్ నగర్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కోలా నాగేశ్వరరావు,అధ్యక్షుడి గా పిల్లలమర్రి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శిగా షేక్ జానీపాషా,వర్కింగ్ ప్రెసిడెంట్ బసవోజు శ్రీనివాసచారి,వైస్ ప్రెసిడెంట్ కీతా రామనాథం, కోశాధికారిగా దేవరం రాంరెడ్డి, కార్యనిర్వాహణ కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ,ఉపాధ్యక్షులుగా ఇట్టిమల్ల రామకృష్ణ,సహాయ కార్యదర్శులుగా దేవరం వెంకటరెడ్డి, షేక్ నాగుల్ మీరా, కోమరాజు అంజయ్య,గౌరవ సలహదారులుగా దేనుమకొండ శేషంరాజు,సలహాదారులుగా నరేందర్,ఆర్పీ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# గాంధీజీ లో సామూహిక అక్షరాభ్యాసం




**నాంపల్లి, ఫిబ్రవరి,03(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థలు, మండలంలోని తుమ్మలపల్లి అంగన్వాడి సెంటర్లో వసంత పంచమి సందర్భంగా సోమవారం సామూహిక అక్షరాబ్యాసం ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించడం జరిగిందీ. ఈ సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి,వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా అడ్మిషన్ పొందిన చిన్నారుల చేత పలక, బలపం పట్టించి అక్షరాభ్యాసం చేపట్టారు. చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్స్ వెంకటేశం, రాజేశ్వరి, అంగన్వాడి, గాంధీజీ పాఠశాల ఉపాధ్యాయులు మరియు పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**తుర్కపల్లి మండలం ,ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుడు అప్పల గోపాల శర్మ ఆధ్వర్యంలో సరస్వతి మాత పుట్టిన రోజు సందర్భంగా వసంత పంచమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ఉపాధ్యాయురాలు సంతోషి, రాధా, రాజేశ్వరి ,శైలజ, కల్పన, శిరీష, లావణ్య ,జకియా విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు

## రాష్టనికి అన్యాయం చేసిన కేంద్రప్రభుత్వం

### - డీసీసీ అధ్యక్షులు అండం సంజీవ్ రెడ్డి



**భువనగిరి,ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లోని స్థానిక,అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా,జిల్లా అధ్యక్షులు అండం సంజీవరెడ్డి మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం లో నిధులు కేటాయించే విషయంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు రాష్ట్రంలో,బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలు ఉన్నాగాని వారి చేతకారితనానికి నిదర్శనమని తెలిపారు రానున్న ఎలక్షన్ లో బిజెపి పార్టీకి మరియు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ మాజీ,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్,పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ఈరపాక,నరసింహ సలావు ద్దీన్ కైరంకొండ,వెంకటేశ్వర్లు బర్రె నరేష్,సోమయ్య లైక్,అహ్మద్ బానోతు వెంకట్ నాయక్,వాసుదేవ్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ ఆత్మహత్య



**కోదాడ రూరల్ ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి)** కోదాడలోని లక్ష్మీపురం కాలనీకి చెందిన కొండపల్లి జయంత్ వయసు 28 సంవత్సరాలు ఇతడు ఆటో డ్రైవర్, శిరీష అనే అమ్మాయిని సుమారు ఆరు సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు మగపిల్లలు, గత రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో బాగా త్రాగిన మైకంలో ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్ కి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య శిరీష గమనించి చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు, బలవంతంగా తెరచి మృతుని శవాన్ని కిందకు దింపినారు. మృతుడి తల్లి కొండపల్లి గాయత్రి ఫిర్యాదు మేరకు కోదాడ టౌన్ ఎస్ఐ షేక్ సైదులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోస్టుమార్టం అనంతరం మృతుని శవాన్ని బంధువులకు అప్పగించడం జరిగింది. ఇట్టి సంఘటనా స్థలాన్ని కోదాడ టౌన్ సిఐ శ్రీ టి. రాము సందర్శించినారు.

## నాంపల్లిలో మత్తు పదార్థాలపై సినిమా షూటింగ్



**నాంపల్లి,ఫిబ్రవరి,03(ప్రజా జ్యోతి):** మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన సుగ్రీవులు నిర్మాత, దర్శకుడిగా, ప్రస్తుతం సమాజంలో డ్రగ్స్ ,మత్తు పదార్థాల వల్ల యువత చెడిపోతున్న అంశాన్ని ఎంపిక చేసుకుని వెన్నెల ప్రొడక్షన్ 1 బ్యానర్ పై సినిమా నిర్మాణం సుగ్రీవుల చేపట్టాడు. దాన్లో భాగంగా సోమవారం నాంపల్లి అంగడి బజార్ సెంటర్లోని వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద షూటింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కుల వెంకటయ్య మాట్లాడుతూ సినిమా సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మత్తులో యువత బాల్యం పై ఏ విధంగా పొగ చూరి పోతుందో తెలిపే అద్భుతమైన సినిమా అని, మరికొద్ది రోజుల్లో షూటింగ్ పూర్తయి మీ ముందుకు రాబోతుందని అన్నారు. యువత మత్తుకు బానిస కావద్దని, తమ జీవితాలను మధ్యలో ఆగం చేసుకోవద్దు అన్నారు. సినిమా షూటింగ్ విజయవంతంగా జరుపుకొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, పున్నం కోటయ్య, మాజీ ఉపసర్పంచులు ఎస్కే చాంద్ పాష, సంఘం గణేష్, వేలాద్రి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వెంకటేశ్వరుడి

# కళ్యాణ మహోత్సవం

### - ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు







**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలంలోని అవంతిపురంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే ఈ వేడుకలను ఆగమశాస్త్ర నియమాల ప్రకారం వేద పండితులు శాస్త్రోక్తంగా కళ్యాణ వేడుకలు నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా వీక్షించారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు :– స్వామివారి కళ్యాణ మహోత్సవానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అనంతరం కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూజారులు రాధాకృష్ణ, రామానుజాచార్యులు, పరశు రామ శర్మ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, ప్రముఖ రైస్ మిల్లర్స్ గౌరు శ్రీనివాస్, కుక్కడపు రామ్మూర్తి, రత్నగిరి రావు, దుర్గ భవాని, శరత్ బాబు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### - బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్



**నల్లగొండ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )** పెండింగ్ లో ఉన్న కళాశాల విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల బలిదానాలు, పోరాటాలతోటే తెలంగాణ రాష్ట్రం సాకారం అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సకారంతోనే కేసీఆర్, రేవంత్ రెడ్డి లు ముఖ్యమంత్రి కాగలి గారని ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చున్నాక తెలంగాణ కోసం పోరాడిన విద్యార్థులను అక్కున చేర్చుకునేది పోయి ఉన్నత విద్యను ఆటకెక్కిస్తూ పేద విద్యార్థుల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని ఒకవైపు విద్యార్థి లోకం అడుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కాలేజీ విద్యార్థులకు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలను రాత్రికి రాత్రి విడుదల చేస్తూ వారికి దోచిపెడుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో పీజుల బకాయిలుగా ఉన్న 4600 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల వలె బిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజుల రియంబర్స్మెంట్ ను అమలు చేయాలని కోరారు. ప్రవేట్ యూనివర్సిటీలో కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సామాజిక రిజర్వేషన్ లు అమలు చేయాలని పేర్కొన్నారు. యూనివర్సిటీలలో చదివే విద్యార్థుల పూర్తి మేస్ బిల్లులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు నర్సింగ్ శివకుమార్, కన్నబోయిన పరమేష్ యాదవ్, శంకర్, ఏర్పుల శ్రవణ్, మహేష్, పృథ్వీరాజ్, మణికంఠ, సతీష్, హరికృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత...

### - భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజలు

### - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,ఫిబ్రవరి3(ప్రజా జ్యోతి) :** దైనందిన జీవితంలో భక్తి మార్గంతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా పట్టణంలో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పాల్గొని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితంలో దైవభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత భక్తి భావం పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల చంద్రారెడ్డి, రాజా రమేష్ యాదవ్,కలసాని చంద్రశేఖర్, పిల్లి ఆంజనేయులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు చేరుపల్లి ముత్యాలు,పిట్టల శంకర్, కమిటీ సభ్యులు పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి,చిన్న నారాయణ,బంధిలి సైదులు, బొల్లెపల్లి శేఖర్ రాజు,సముద్రాల అరవింద్,పాంపాటి శ్రీనివాస్, గార్లపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నులి పురుగుల నివారణకు

# అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):**సోమవారం కలక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న అన్ని స్కూల్స్,సంక్షేమ హాస్టళ్లలలో మాత్రలు వేయించాలి. తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,01,560 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు,ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు,వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు. 1 సం? పిల్లలకు 1/2( ఆఫ్ టాబ్లెట్) 2నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని,3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండటం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్త్ హీనతను గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగుల చనిపోతాయని,ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ కోటాచలం డిఇఓ అశోక్ డి డబ్ల్యూ నరసింహారావు ఏంటి ఈ పి డాక్టర్ నజియా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కోదాడ జయమనోరి డి ఎస్ సి డి ఓ కే లత ఇండస్ట్రియల్ సీతారాం పిడి మెప్మా 3 రేణుక మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి హుజూర్నగర్ రమాదేవి కోదాడ యాకుబ్ పాషా నేరేడుచర్ల కమిషనర్లు పాల్గొన్నారు.

# పెద్దగట్టు కు నిధుల విడుదలపై యాదవ సంఘం హర్షం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03, ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి పొందిన పెద్దగట్టు (దురాజ్ పల్లి ,గొల్లగట్టు) జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌలిక వసతుల కొరకు ఐదు కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినందుకు యాదవ సంఘం నాయకులు హర్షం ప్రకటించారు. సోమవారం స్థానికంగా యాదవ సంఘం రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇక్కడి ప్రాంత ప్రజల అవసరాల కోసం ఈ విషయమై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన నలగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి కి యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు . దురాజ్ పల్లి జాతర ఈనెల 16వ తారీఖున ప్రారంభమై 20వ తారీకు రోజు ముగుస్తుందన్నారు. ఈ జాతరకు అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, డి. బి. ఆర్ యాదవ్, చిమట శ్రీనివాస్ యాదవ్, పొదిల వెంకన్న యాదవ్, గంగుల బిక్షం యాదవ్, మహేష్ యాదవ్, కొర్ర పిడత సురేష్ యాదవ్, జంగా లక్ష్మణ్ యాదవ్, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కు తీవ్ర అన్యాయం

<u>పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు</u>

<u>దామాషా ప్రకారం రాష్ట్రానికి కేటాయింపులు లేవు</u>

<u>పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజాద్ అలీ</u>

<u>కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం</u>

<u>జిల్లా చైర్మన్,కాంగ్రెస్ పార్టీ వాణిజ్య సెల్ కక్కిరేణి శ్రీనివాస్</u>



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):**టీపీసీసీ,సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ ఛైర్మెన్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ,నిర్మలా సీతారామన్ దిష్టి బొమ్మ దగ్ధం –నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ,రాష్ట్రం నుండి ప్రజలు పన్నులు రూపేణా కేంద్రానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుంటే,రాష్ట్రానికి వాటాగా రా వాలిసిన నిధులను కూడా కేటాయించక పోవడాన్ని తప్పు పట్టారు. పట్టన అధక్షులు అంజాద్ అలీ మాట్లాడుచూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన రీజనల్ రింగ్ రోడ్డుకు,రింగ్ రైల్ కు,మూసీ పునరుజ్జీవానికి,మెట్రో రైలు విస్తరణకు,కొత్త రైల్వే లైన్ లకు,జాతీయ రహదారులు తదితర వాటికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు వినతి పత్రాలు ఇచ్చినా కనీసం పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వాణిజ్య సెల్ జిల్లా ఛైర్మెన్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచూ ఇది పూర్తిగా బిజెపి తన రాజకీయ ప్రయోగాలకోసం రూపొందించిన బడ్జెట్ లాగా ఉందని దుయ్యబట్టారు. బిజెపి తమ మిత్రరాష్ట్రాలకు ఎక్కువ నిదులు కేటాయించి,సమీపం లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు ఎక్కువ బడ్జెట్ కేటాయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులతో కలిపి 6 గురు బిజెపి ఎం. పి. లు ఉన్నారని వాళ్ళు కనీసం నోరు మెదపకపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని చకిలం డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయించే దాకా కాంగ్రెస్ పార్టీ అవిశ్రాంత పోరాటం చేస్తుందని,కేంద్రం ఈ విధంగా రాష్ట్రాల పట్ల వివక్ష చూపించడం మంచిది కాదని చకిలం రాజేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం,బైరు శైలేందర్,దారావత్ వీరన్న నాయక్,కుమ్మరికుంట్ల వేణు,వేములకొండ పద్మ,బేగ్,జావేద్,నాగుల వాసు,ఆలేటి మాణిక్యం,రుద్రంగి రవి,శబరీనాథ్,బచ్చలికూర శ్రీనివాస్, అన్నవ ఁయ్య రాము,ఇస్రార్ అహ్మద్,చెరుకు రాము,వెన్న మధుకర్ రెడ్డి,పందిరి మల్లయ్య,జమాండ్ల సత్యనారాయణ రెడ్డి,పోరెడ్డి శంకర్ రెడ్డి,గునగంటి సైదులు,రాపర్తి శ్రీనివాస్,పిడమర్తి ఉపేందర్,మహిళా కాంగ్రెస్ నాయకులు దివ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు - లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి - రాకేష్ కుమార్



**చింతలపాలెం ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)** : ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలన్న డిమాండ్ తో వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు ‘లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడానికి మాదిగ అనుబంధ సంఘాలు అన్ని ఏకమై కదం తొక్కాలని సోమవారం హుజూర్ నగర్ నియోజక వర్గ మాదిగ జర్నలిస్టుల ఫోరం ప్రధాన కార్యదర్శి గొల్లపూడి రాకేష్ కుమార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. మందకృష్ణ మాదిగ సారధ్యంలో 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి అంతిమంగా జరుగుతున్న మాదిగల వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను మాదిగలందరూ ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టు మిత్రులు, ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం మండలంలో ఉన్న మాదిగ జాతి బిడ్డలంతా తమ సంకకు డప్పు వేసుకొని తప్పకుండా హాజరు కావాలని , మాదిగలు అధిక సంఖ్యలో హైదరాబాద్ కు తరలి, ప్రభుత్వాల కళ్ళు తెరిపించి సభను విజయవంతం చేయాలని కోరారు.

## దారి తప్పి...టూ టౌన్ కు చేరిన బాలుడు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03, ( ప్రజాజ్యోతి ):** తన పేరు, తండ్రి పేరు తప్ప అడ్రస్ చెప్పలేకపోతున్న 12 సంవత్సరాల బాలుడు మిర్యాలగూడ టూ టౌన్ స్టేషన్ కు చేరాడు. సోమవారం సి ఐ పి. నాగార్జున మాట్లాడుతూ ఆదివారం రాత్రి తిప్పర్తి మండలం రాయని గూడెం స్టేజి వద్ద మిర్యాలగూడ వస్తున్న ఆర్టిసి బస్సు ఎక్కిన బాలుడు బస్టాండ్ లో దిగి భయాందో ళనకు గురై ఎలాంటి వివరాలు చెప్పలేకపోవటంతో ఆర్టీసీ సిబ్బంది మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారని తెలిపారు. బాలుడి ని విచారించగా తన పేరు పంపాపతి అని, తండ్రి పేరు గోపాల్ అని మాత్రమే చెబుతున్నాడని, మిగతా వివరాలు ఏవి చెప్పలేకపోతున్నాడని తెలిపారు. బాలుడిని గుర్తించిన వారు మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులకు సిఐ 872670150,ఎస్సై 9966498185 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## వేల గొంతులు లక్ష డప్పుల పోస్టర్ ఆవిష్కరణ



**రామన్నపేట ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి)** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 7న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ‘లక్ష డప్పులు..వేల గొంతులు’ మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజివి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక గెస్ట్ హౌస్ లో మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్ పోస్టర్ ని ఎమ్మార్పీఎస్ నాయకులతో ఆవిష్కరించారు. అనంతరం నోముల చిరంజీవి మాట్లాడుతూ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 7న హైదరాబాద్ లో జరిగే మహా ప్రదర్శన కార్యక్రమానికి అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సుక్క శ్రవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, కళాకారుల బృందం జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు నోముల విష్ణు, మేడి రాజు, మేడి ఆంజనేయులు, నారపాక లక్ష్మణ్, నకిరేకంటి సుదర్శన్ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వెయ్యి గొంతులు... లక్షడప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి



**హాలియా,ఫిబ్రవరి3(ప్రజా జ్యోతి) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్న డిమాండ్ తో వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడానికి మాదిగ అనుబంధ సంఘాలు ఏకమై కదంతొక్కాలని జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదిష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం హాలియా పట్టణంలో ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో గోడ పత్రిక ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ,ఎడవల్లి సోమశేఖర్,మాజీ ఎంపీపీ కొండల్, బూడిద విజయ్,బందిలి చిన్న సైదులు,నకిరేకంటి సైదులు మాదిగ, గార్లపాటి చిన్న శేఖర్,మామిడి శంకర్,తక్కెళ్ళపల్లి సైదులు, ఎడవల్లి రంజిత్, విజయ్,మధు రాజు,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో వసంత పంచమి పూజలు




**చౌటుప్పల్ ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో భక్తి శ్రద్ధలతో వసంత పంచమిని సోమవారం నిర్వహించుకున్నారు. సరస్వతి దేవి అమ్మవారికి విశేష పూజాదికాలు నిర్వహించారు. సరస్వతి దేవి ఆవాహన పూజ, హెూమము చేపట్టారు. అనంతరం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి దంపతులు నూతన విద్యార్థులకు ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఆ సరస్వతీదేవి కరుణాకటాక్షాలు సిద్ధించి మంచి విజయాన్ని చేకూర్చాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం



**అత్మకూర్ ఎం ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)** ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివ దీక్ష చేస్తున్నటువంటి శివ స్వాములకు మండల కేంద్రానికి చెందిన బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు నరసింహ భరత్ ఉపేందర్ విజయ్ శ్యామ్ బిక్షపతి సాయి రెడ్డి సాయి మధు శివ రవి విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ జనాభా ను తక్కువగా చూపుతూ మోసం చేస్తున్నప్రభుత్వం

### – బీసీ నేత జాజుల లింగం గౌడ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03, ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన కులగణన సర్వే నివేదికలో బీసీల జనాభా శాతాన్ని తక్కువగా చూపుతూ మోసం చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సమగ్ర కులగణన పూర్తి స్థాయిలోజరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సర్వే నివేదిక తప్పులతడకగా ఉందని అన్నారు. తమ అంచనా ప్రకారం తెలంగాణ జనాభాలో బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉండాలి. గతంలో కంటే ఇప్పుడు బీసీ జనాభా తగ్గినట్లు చూపించారు. బీసీల కులాల వారీగా జాబితా ఇవ్వాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.



## విద్యార్థినులను విద్య, క్రీడలు, అన్ని అంశాలలో..

# తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

- జేఈఈ మెయిన్స్, ఎన్ఐటి, నీట్ ఎంట్రన్స్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- కేజీబీవీల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచన



**నల్గొండ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల విద్యార్థినులను విద్య, క్రీడలు,అన్ని అంశాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కేజీబీవీల ప్రత్యేక అధికారులకు సూచించారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కేజీబీవీ ప్రత్యేక అధికారులతో కేజీబీవీ లోని విద్యార్థుల ఆహారం, విద్య, నిర్వహణ, తదితర అన్ని అంశాలలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా కేజీబీలలో చదివే విద్యార్థినులను అన్ని అంశాలలో తీర్చిదిద్ది వారిని మంచి సామర్థ్యం ఉన్నవారిగా తయారు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి జేఈఈ మెయిన్స్, ఎన్ఐటి, నీట్ తదితర ఎంట్రన్స్ పరీక్షలకు వారిని సన్నద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో ప్రతిభ కలిగిన ఎంపికైన విద్యార్థులకు మంచి కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి 5 విద్యార్థినులకు సైన్స్ ఎక్స్పోలకు తీసుకు వెళ్లే విధంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. కేజీబీవీ ల అంతర క్రీడా పోటీలు తోపాటు, జోనల్ స్థాయిలో నిర్వహించే క్రీడలలో విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబరిచి క్రీడలలో రాణించే విధంగా వారిని తయారు చేయాలన్నారు. జెఈఈ, ఎన్ఐటి, నీట్ తదితర పరీక్షలకు ఎన్సిఆర్టి పుస్తకాలు ఇవ్వటం జరుగుతుందని, ఇందుకు పాఠశాల వారీగా జాబితా రూపొందించాలన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిసిడిఓ సరిత, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, తదితరులు ఉన్నారు.



# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి గుండు సున్నా

- డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన
- పీఎం మోడీ, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మల దగ్ధం




**నల్గొండ ప్రజాజ్యోతి ప్రతినిధి:** కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా బిజెపి ప్రభుత్వం వివక్ష చూపించిందని డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా టిపిసిసి పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ లో పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్ కేటాయింపులో తెలంగాణపై వివక్షత చూపించిందని ధ్వజమెత్తారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ బడ్జెట్ కేటాయించిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించకుండా పక్షపాతం వహించిందని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల,మెతాల పేరుతో విడదీస్తుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సమైక్యతకు మారుపేరని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు, పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. రాబోయే రోజులలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని స్పష్టం చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి 26 వేల కోట్ల పన్నులు తీసుకొని బడ్జెట్లో తెలంగాణకి కేటాయించింది గుండు సున్నా అని అన్నారు. మోడీ మూడుసార్లు పీఎం అయినా పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం రూ. 1 లక్ష 60 కోట్లు కేటాయించాలని కోరడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ కేంద్రం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. చిన్న రాష్ట్రాలు అభివృద్ధి కోసం మోడీ నిధులు కేటాయించకుండా పక్షపాతం చూపించాడని విమర్శించారు. మోడీ పేదల కోసం బడ్జెట్ కేటాయించకుండా కార్పొరేట్ సంస్థలకు బడ్జెట్ కేటాయిస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కుసుకుంట్ల రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడిగ శ్రీను, బొజ్జ శంకర్, సమద్, కత్తుల కోటి, ఖలీల్, ఇంతియాజ్ హుస్సేన్, పోలే జయాకర్, అల్లి సుభాష్ యాదవ్, ఎండి ఇంతియాజ్, దుబ్బ అశోక్ సుందర్, బీరం కరుణాకర్ రెడ్డి,ఇటికాల శ్రీనివాస్, ఇబ్రహీం, గురిజ వెంకన్న,వజ్జ రమేష్ యాదవ్, జూలకంటి వెంకట్, పుట్టా రాకేష్, వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, అజ్జు, ఎలుక సైదిరెడ్డి, పిల్లి గిరి యాదవ్, పేర్ల ఈశ్వర్, జెకె రాజు, కంచర్ల కుంట్ల వెంకట్ రెడ్డి, పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి, చింతపల్లి గోపాల్, నాగేశ్వరరావు, కిన్నెర అంజి, పెరిక హరిప్రసాద్, దాసరి శంకర్, దాసరి విజయ్, పరుశురాం, కృష్ణ, వెంకన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## త్రినీటి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 3( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని త్రినీటి పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని త్రినీటి విద్యాసంస్థల ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవిబి కృష్ణారావు లతో కలిసి పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస చేయించారు. ఈ కార్యక్రమంలో త్రినీటి విద్యాసంస్థల ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవిబి కృష్ణారావు, శివరాణి, శ్రీదేవి మంజుల, జ్యోతి,కొండమ్మ,లోవ కుమారి,సుమలత, స్వరూప,భార్గవి, శ్రీవాణి, నీరజ,స్వప్న,అంజలి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# డప్పు సబ్బండ వర్గాల గొంతుక



**మోతె ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి ):** డప్పు ఒక సాంస్కృతిక ఆయుధమే కానీ డప్పు సబ్బండ వర్గాలకు యుగయుగాలుగా గొంతుకగా నిలిచింది. సంతోషాన్ని పంచడంలో సంగీత నాదమయింది. ఆకలి కేకల అభాగ్యుల కన్నీళ్లను తుడవడంలో సమాజానికి పెద్దన్నలా నిలిచింది డప్పు. సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పడంలో ఆధ్యాత్మిక గ్రంథం అయింది డప్పు. విషాదఛాయలు అలుముకున్నప్పుడు విషాదాన్ని చీల్చి రేపటి ఉషోదయాన్ని చూపించే ఆదరణ శబ్దం అయింది డప్పు. ఆదిమ వాయిద్యంగా కొనియాడ బడుతున్న ఈ డప్పు. సబ్బండ వర్గాలకు సమాజ సేవ చేసే ఆది మాదిగ మదిలో పూరుడోకుంది డప్పు. ఆదిమ మహా శిల్పి మాదిగ కళల రూపమే ఈ డప్పు. డప్పు అంటే నాదం. డప్పు అంటే తాళం. డప్పు అంటే వేదం. డప్పు అంటే ధైర్యం. డప్పు అంటే ప్రశ్న. డప్పు అంటే హక్కుల పోరు. డప్పు అంటే మండే నిప్పుల కొలిమి. డప్పు అంటే తిరుగుబాటు. డప్పు అంటేబలహీనుల బలము. డప్పు అంటే ఉప్పెన. డప్పు అంటే పసి పిల్లల చిరు నవ్వు డప్పుఅంటే మనసును తాకే మధుర నాదం, ఆ డప్పు రూపం సాధారణంగా తలభాగం 32 సెంటీ మీటర్ల నుంచీ, 23 సెంటీ మీటర్లు ఉంటుంది. డప్పు దరువు అనేది ప్రాచీనమైన సంగీత కళ. గ్రామాలలో డప్పు వాయిద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. గతంలో పెళ్ళిళ్ళ సందర్భంలో ఎన్ని ఎక్కువ డప్పులు ఉపయోగిస్తే ఆ పెళ్ళి ఊరేగింపు గురించి అంత గొప్పగా చెప్పుకునేవారు. అప్పట్లో ప్రతి కార్యక్రమాని కి డప్పు ఉండాల్సిందే. ఈ నాటికీ చాలా పల్లెల్లో డప్పు ద్వారానే చాటింపు వేస్తూ ఉంటారు. సమాచారాన్ని చేరవేయడంలో డప్పు ప్రత్యేకతే వేరు. ఏ మీడియా లేని రోజుల్లో డప్పు నే మొదటి మీడియా కానీ ఇప్పుడు కనుమరుగవుతున్న ప్రాచీణ సంగీత కళల్లో డప్పు మొదటిది. ప్రతి మాటకు ప్రతి పాటకుప్రతి ప్రశ్నకు ప్రతి బదులుకు మొదట చివర నిలిచేది డప్పు. ఉప్పులేని కూర ఎలా ఉంటుందో. డబ్బు లేని కార్యం ,కార్యక్రమం కూడా అలానే ఉంటుంది. కాబట్టి పాటకు ప్రాణం పోసేది . ఆహ్లాదకరమైన. ఆలోచ పుట్టించేది. ఆనందాన్ని ఇచ్చేది. అగ్గినిరాజేసేది, ఉగ్గు పాలు తాగే పసిపిల్లలకు నిద్రపుచ్చేది కూడా డప్పు నే . అందుకే డప్పు సబ్బండ వర్గాల గొంతుకైంది. డప్పు. అలాంటి ప్రశ్నించే ప్రపంచ ప్రధమ సంగీత నాదాన్ని సృష్టించిన ఆదిమ శిల్పి మాదిగకు వందనం. కనకన మ్రోగే నిరసనల నిప్పుల నాదమైన డప్పు కు వందనం. ఆ డప్పు ను డప్పు కలలను భావితరాలకు అందించేందుకు కృషి చేస్తున్నా డప్పు కళాకారులకు వందనం. డప్పుకు వందనం.



**వ్యాసం రచయిత:గట్టిగుండ్ల, రాము జర్నలిస్ట్**

# బీసీ జనాభాపై ప్రభుత్వం తప్పుడు సర్వే లెక్కలు మానుకోవాలి

**- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్**

**తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం బీసీ జనాభా పై తప్పుడు సర్వే లెక్కలను మానుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిడిగం నాగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బీసీలపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని, రాష్టంలో అధికంగా ఉన్న బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన విషయం కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 52 శాతం ఉంటే, ప్రస్తుత కుల గణనలో 46 శాతం చూపిస్తున్నారని మండి పడ్డారు. గతంలో ఓసీల జనాభా 10 శాతం లోపు అని చెపుతుండంగా, ఇప్పుడు 15 శాతం పెరిగిందని, అలాగే ఎస్సీ, ఎస్టీల జనాభా శాతం పెరిగితే, 50 లక్షల మంది బీసీల జనాభా ను తక్కువ చేసి చూపడంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో అర్ధం కావడం లేదని అన్నారు. ఇప్పటికే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ పేరుతో బిసి లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పుకునేందుకు కుల గణన సర్వే ను ఉపయోగించుకొని బిసి లను తక్కువగా చూపి అన్యాయం చేస్తుందని అన్నారు. బీసీలను అన్యాయం చేస్తే రాష్ట్ర బీసీలు అందరూ కలిసి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం అని పేర్కొన్నారు. బీసీల అణచివేతకు గురి చేస్తే తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర ప్రజలకూ హితవు పలికారు. బీసీ జనాభా తగ్గింపు పై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బీసీ ఉద్యమం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.



# డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన

**- ఎస్సై యాదవేందర్ రెడ్డి....**

**మోతె ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల నందు సైబర్ నేరాల పైన, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అనంతరం ఎస్సై యాదవ్ రెడ్డి మాట్లాడుతూ..... జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశచూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు, మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యోద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ శ్రీదేవి, షరీఫ్, మహిళా కానిస్టేబుల్ విజయ,రేఖ, కళాబృందం సభ్యులు గోపయ్య, గురులింగం, కృష్ణ, టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



# చదువుల తల్లి సరస్వతి దేవి కి పూజలు



**హాలియా,ఫిబ్రవరి3(ప్రజా జ్యోతి)** వసంత పంచమి ని పురస్కరించుకొని చదువుల తల్లి సరస్వతి దేవి జయంతి సందర్భంగా హాలియా పట్టణములో హాలియా పబ్లిక్ స్కూల్ లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యలో చక్కని ఫలితాలను సాధించాలని సరస్వతి మాత ఆశీస్సులు కలగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ తడకమల్ల శ్రీనివాస్ గుప్తా,ప్రిన్సిపాల్ ఎన్ గోపి నాయర్, పి ఈ టి ఎడవల్లి రాంబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో పాడి ఆవు మృతి సుమారు లక్ష ఆస్తి నష్టం



**భువనగిరి,రూరల్ ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)** భువనగిరి,మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన,కంసాని కృష్ణ పాడి ఆవు,సోమవారం రోజు ఉదయం, పెంచికల్ పహాడ్ గ్రామ శివారులోని తన బావి వద్ద మేత మేస్తుండగా కరెంట్ షాక్ కు,గురై అక్కడే మృతి చెందడం జరిగింది. సుమారు ఆవు,విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఆవులు వ్యవసా యమే తమకు జీవనా రాధమని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**నడిగూడెం ,ఫిబ్రవరి 3 ,ప్రజా జ్యోతి:** వసంత పంచమిని పురస్కరించుకొని నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి విద్యార్థులు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయుల, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన మాట్లాడుతూ వసంత పంచమి రోజున సరస్వతి దేవి పుట్టినరోజును జరుపు కొంటారని తల్లి దీవెనలతో విద్యార్థిని, విద్యార్థు లు వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరూ సరస్వతి దేవి ప్రార్థన, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ్రులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, హర్ష, సైదులు, రాంబాబు, మల్లిక ,రమ్య, లక్ష్మి, వైదేహి, నాగమణి, రజియా, త్రివేణి ,వీర కుమారి జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మఠంపల్లి ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న ఎల్బి స్టేడియం నుంచి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే లక్షల డప్పులు వేల గొంతులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను మఠంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మండలంలోని ప్రతి ఇంటి నుంచి మాదిగ బిడ్డ జబ్బకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకోవాలి మాదిగల శక్తిని చాటి చరిత్రను సృష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్నాయకులు,ఎంజెఎఫ్,ఎమ్మెస్ఎఫ్,విహెచ్పీఎస్,దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలి:నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య



**నిడమనూరు, ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):** విద్యార్థులు చదువులను నిర్లక్ష్యం చేయకుండా లక్ష్యంతో చదువుకోవాలని, సమాజంలో ఉన్నతమైన చదువులతోనే సరైన గౌరవం లభిస్తుందని నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య అన్నారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలోని బీసీ వసతి గృహన్ని అకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అవగాహన కల్పిచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సమయాన్ని సద్వినియెగం చేసుకోవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావడానికి ఇష్టంతో చదువుకోవాలని సూచించారు. మోబైల్ ఫోన్కు భానిస కావద్దని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో నిడమనూరు ఎంఈఓ లావురి వెంకన్న నాయక్, ఏఎస్ఐ రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

# టిజి ఆల్ మేవా నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా అష్రఫ్ అహ్మద్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 03,( ప్రజాజ్యోతి ): –** మిర్యాలగూడ జడ్పిహెచ్ఎస్ ఉర్దూ మీడియం లో పిఇటిగా పని చేస్తున్న మహమ్మద్ అష్రఫ్ అహ్మద్ తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ (టిజి ఆల్ మేవా) నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అహ్మద్, కోశాధికారిగా మహమ్మద్ రఫీక్ నియమించారు. పదవి కాలమ్ మూడు సంవత్సరాల కాలం పాటు ఉంటుందన్నారు ఈ సందర్భంగా అష్రఫ్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని అన్ని డివిజన్, మండలాలలో ఆల్ మేవా కార్యవర్గాలను నియమించి ఆల్ మే వాను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ హుస్సేన్ కు రాష్ట్ర కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అమలుకు నోచుకోని డిజిటలైజేషన్...

## -అటకెక్కిన ఈ పంచాయతీలు

**నిడమానూరు,ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** సాంకేతికాభివృద్ధి వినువీధుల్లో విహరిస్తున్న వేళ ప్రభుత్వ కార్యాలయాలు నేటికీ అందిపుచ్చుకోకపోవడం శోచనీయం. డిజిటల్ రంగంలో రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో ఉంచడమే లక్ష్యమని చెప్పడం తప్పా అమలు అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. ప్రస్తుత 5జీ కాలంలోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో 1జీ సేవలే అన్నట్లుగా పరిస్థితి కనిపిస్తోంది. పాలక వర్గాలు, అధికార యంత్రాంగాలు ఈ–పంచాయతీల ఊసే మరచిపోయాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రస్తుతం కొందరు అధికారులు, సిబ్బంది సమయపాలన లోపం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫేస్ ఐడీలు, డిజిటల్ థంబ్ ఇంప్రెషన్ లేకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగుల హాజరులో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలు కార్యాలయాల్లో నేటికీ డిజిటల్ థంబ్, ఫేస్ ఐడీలు లేకపోవడం గమనార్హం. దీంతో ఉద్యోగులు తమ ఇష్టానుసారంగా వచ్చి వెళ్తుండడంతో పలు పనుల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. అత్యంత వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా 2015లో అప్పటి ప్రభుత్వం ఈ–పంచాయతీల ప్రతిపాదనను తెర మీదకు తెచ్చింది. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కంప్యూటర్తోపాటు ఇంటర్నెట్ కనెక్షన్ ద్వారా గ్రామాల్లో ఆన్ లైన్ సేవలు అందించే దిశగా ప్రణాళికలు చేశారు. కానీ నేటికీ పలు జీపీల్లో ఆ ఛాయలు కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రస్తుతం కొందరు అధికారులు, సిబ్బంది సమయపాలన లోపం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫేస్ ఐడీలు, డిజిటల్ థంబ్ ఇంప్రెషన్ లేకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగుల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నేటికీ డిజిటల్ థంబ్, ఫేస్ ఐడీలు లేకపోవడం గమనార్హం. దీంతో ఉద్యోగులు తమ ఇష్టానుసారం వచ్చి వెళ్తుండడంతో తమ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పాడుతున్నాయి.




**-పని చేయని సీసీ కెమెరాలు..**

ప్రభుత్వ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు కొన్ని చోట్ల మాత్రమే ఉన్నాయి. సబ్ రిజిస్ట్రార్/తహశీల్దార్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఉండి రిజిస్ట్రేషన్ తదితర పనులను వీడియో రికార్డింగ్ చేయాల్సి ఉన్నప్పటికీ పలు తహశీల్దార్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు కనిపించడం లేదు. దీంతో పలు అక్రమాలు జరుగుతున్నాయనేది పలువురి వాదన. ఉద్దేశపూర్వకంగానే సీసీ కేమెరాలను పని చేయకుండా చేస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. భూ రిజిస్ట్రేషన్కు ఉదయం 11గంటలకు స్లాట్ బుక్ చేసుకుంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సాయంత్రం 5గంటలకు రిజిస్ట్రేషన్ పూర్తి అవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-అటకెక్కిన ఈ పంచాయతీలు..**

అత్యంత వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా 2015లో అప్పటి ప్రభుత్వం ఈ–పంచాయతీల ప్రతిపాదన తెర మీదకు తెచ్చింది. మండలంలోని పంచాయతీ అధికారి పరిధిలో పంచాయతీ ఆపరేటర్స్ ఉన్నప్పటికినీ గ్రామ పంచాయతీలకు సంబంధించిన పనులు సకాలంలో బర్త్ సర్టిఫికేట్ ఇంటికి సంబంధించిన పనుల కొరకు నెలల తరబడి కార్యాలయానికి ప్రజలు తిరగవలసి వస్తుందని మాజీ ప్రజప్రతినిధులు వాపోతున్నారు.

# ఘనంగా కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం





**మఠంపల్లి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి** కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల ఆధ్వర్యంలో దివ్య బలి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఫాదర్ మాట్లాడుతూ మఠంపల్లి మండల కేంద్రంలోని గత 26 సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో నెలకొని ఉన్న కానుక మాత తల్లి మాకు తోడుగా ఉంటూ తమ సన్నిధికి వచ్చిన భక్తులందరిని చల్లగా దీవిస్తూ అందరి కోరికలు తీరుస్తున్న ఆ తల్లి పండుగను నేడు కొనియాడం శుభ సంతోష దాయకమని లోక రక్షకుని అందించిన మరియ తల్లి మన బాధలను వ్యాధులను ఇతర సమస్యలను తమ కుమారుని మన కొరకు ప్రార్థించి మన అవసరాలను తీర్చి తల్లి కానుక మాత ఆ తల్లి దీవెనలు పొందుటకు ప్రతి ఒక్క క్రైస్తవ విశ్వాస భక్తులు వచ్చి దేవుని ఆశీస్సులు పొందారు. మధ్యాహ్నం రెండు గంటలకు వత్తుల సమర్పణ సాయంత్రం నాలుగు గంటలకు గ్రామ పురవీధులలో కానుక మాత తేరు ప్రదక్షణకు భక్త మహిళలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన



విచారణ గురువులు బాల జ్యోతి రెడ్డి గోలి ఇన్నయ్య తంబీ జోసెఫ్ జోజి బాబు వేముల సాగర్ విజయ్ సిస్టర్స్ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# కోదాడ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో ఘనంగా వసంత పంచమి మహోత్సవం వేడుకలు

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి)** స్థానిక బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో వసంత పంచమి గణనీయంగా జరిగింది. దీనిలో తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపాల్,సహ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అక్షరమంటే నాశనం లేనిది విద్య యశస్సును,కీర్తిని పెంచుతుంది. విద్య విచక్షణనీ నేర్పుతుంది. విద్య సమాజాన్ని తీర్చుదిద్దుతుంది. అలాంటి అక్షరం మన జ్ఞానాన్ని పెంపొందించేలా దోహదం చేయాలి. అక్షరాభ్యాసం చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి ఆ సరస్వతీ కటాక్షం ఉండి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజ్జంకి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. నేర్చుకున్న విద్య మన తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా విద్యార్థికి కీర్తి పెంచేలా ప్రతి విద్యార్థి మంచి నడవడికతో ఉండాలని పాఠశాల వైస్ ప్రిన్సిపల్ పి ఎస్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# అధ్యక్ష పదవి పై.. రచ్చకెక్కిన బిజెపి లీడర్లు



**వర్షిత్ రెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల సీనియర్ల నిరసన**

**అధిష్ఠానం పునరాలోచన చేయాలి డిమాండ్**

**పార్టీని మోసం చేసి పదవి తీసుకోవడమేంటని సూటి ప్రశ్న**

**అధ్యక్ష పదవి మార్పు జరిగే వరకు పార్టీ మెట్లు తొక్కమని శబదం**

**విలేకరుల సమావేశంలో పలువురు బిజెపి సీనియర్ నాయకులు**

**నల్గొండ ప్రజా జ్యోతి ప్రతినిధి :** నల్లగొండ జిల్లాలో బిజెపి అధ్యక్ష పదవి చిచ్చుపెట్టింది. ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకోని పని చేస్తున్న వారిని కాదని, కనీస వయసు అర్హత కూడా లేని వ్యక్తికి జిల్లా పగ్గాలు అందించడం పై కమలం నేతలు గుర్రుమంటున్నారు. పార్టీలో అత్యంత జూనియర్, వయసు రిత్యా కూడా జిల్లా అధ్యక్షుడికి ఉండాల్సిన వయసు కూడా లేని వ్యక్తికి పదవి ఎలా ఇస్తారంటూ నల్లగొండ జిల్లా నేతలు రాష్ట్ర పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షునిగా గతంలో పనిచేసిన నాగం వర్షిత్ రెడ్డికే తిరిగి అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. ఈ విషయంపై జిల్లాలోని కమలం పార్టీ సీనియర్ నేతలు బగ్గుమంటున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, మాజీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి పోతేపాక సాంబయ్య తదితరులు మాట్లాడుతూ.. పార్టీ నిర్ణయాన్ని ప్రశ్నించే సమావేశం పెట్టడం దురదృష్టకరమన్నారు. ఈ విషయం పట్ల ఎంతో చింతిస్తున్నామని పేర్కొన్నారు. చిన్ననాటి నుండి నల్లగొండ జిల్లా లో బిజెపి నాయకులు క్రమశిక్షణతో ఎదిగారని తెలిపారు. నల్లగొండ జిల్లాలో గత కొంతకాలంగా జరుగుతున్న కొన్ని సంఘటనలు బాధాకరమన్నారు. కేంద్ర పార్టీ నియమ, నిబంధనలు తుంగలో తొక్కి జిల్లా పార్టీ అధ్యక్షుని నియామకం జరిగిందని ఆరోపించారు. ఆ నియమాకాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. పునర్ పరిశీలన చేయాలని ముక్తకంఠంతో కోరుతున్నట్లు డిమాండ్ చేశారు. రెండోసారి క్రియాశీలక సభ్యత్వం ఉంటేనే ఈసారి మండల అధ్యక్షునిగా అవకాశం ఉంటుంది. మండల, జిల్లా కమిటీలో అవకాశం ఉంటుందని పార్టీ అధిష్టానం నిర్ణయించిందని చెప్పారు. నల్లగొండ జిల్లా అధ్యక్షుని నియామకం సక్రమంగా జరగలేదని, వర్షిత్ రెడ్డికి మొన్నటి వరకు సాధారణ సభ్యత్వమే లేదు. క్రియాశీలక సభ్యత్వం ఎవరికీ రాలేదు. రెండుసార్లు క్రియాశీలక సభ్యత్వం ఉంటేనే జిల్లా అధ్యక్షత బాధ్యతలను ఇవ్వాలని కేంద్ర పార్టీ చెప్పినా.. రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని మోసం చేసి వర్షిత్ రెడ్డి అధ్యక్ష పదవిని తెచ్చుకున్నాడని దీన్ని జిల్లా లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. 11 నెలలుగా అతని కార్యకలాపాలు చూస్తే పేమెంట్ వర్కలను పెట్టుకొని నిజమైన కార్యకర్తలను అవమానపరచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గారడి మాటలు, నిత్యం అబద్ధపు మాటలు ఉన్నాయే తప్ప చేతలు ఏమీ ఉండవని, అలాంటి వారికి అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తే పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తామంతా బయటకు వచ్చి సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. పార్టీని మోసం చేసి పదవిని తీసుకోవడం ఒక్క వర్షిత్ రెడ్డికే దక్కిందని ఎద్దేవ చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లోను నిధులను దుర్వినియోగం చేశాడని, పార్టీ కార్యాలయ కరెంటు బిల్లులు పెండింగ్లో పెట్టాడని ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో కార్యకర్తల కోసం కనీసం న్యూస్ పేపర్ లు కూడా అందుబాటులో లేవని మండిపడ్డారు. ఇంతకాలం అధ్యక్ష బాధ్యతలు నిర్వహించి అతను చేసింది ఏమీ లేదని విమర్శించారు. బిజెపి అధిష్టానం అధ్యక్ష నియాకంలో ఇప్పటికైనా సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు బిజెపి పార్టీ కార్యాలయ మెట్లు తొక్కమని శపదం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పలువులు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**రామన్నపేట ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి** క్రిష్ణవేణి పాఠశాల లో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. పురోహితుల సమక్షంలో వేద మంత్రాలతో సరస్వతి మాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పాఠశాల లో విద్యాభ్యాసం కోసం నూతనంగా చేరిన విద్యార్థుల కు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాన్డెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది




## లక్షల డబ్బుల సభను విజయవంతం చేయాలి

**మాదిగ జర్నలిస్టు ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్**



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 03, (ప్రజాజ్యోతి) :** ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన లక్షల డబ్బుల మహాసభను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్ అన్నారు. లక్షల డబ్బుల సభ పోస్టర్ ను సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన లక్ష్యం కోసం ప్రతి మాదిగ ఈ లక్షల డప్పుల సభను ముందుండి విజయవంతం చేయాలని కోరారు. మాదిగలంతా దండిగా కదలాలని దండోరా మోగించాలని సూచించారు. ఈ లక్షల డబ్బుల సభ తో పాలకుల కళ్ళు విప్పేలా చేయాలని, దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాన్ని విజయవంతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పందుల మల్లేష్, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్రాల పరమేష్, సీనియర్ జర్నలిస్టు పడాల నాగయ్య, పందుల భాస్కర్, జర్నలిస్టు సంఘం నాయకులు దుబ్బా విజయభాస్కర్, మేడి యాదయ్య, భీమనపల్లి సైదులు, పందుల నరసింహ, పందుల పాండరీ, బోయపర్తి సైదులు, పందుల రాజేష్, సునీల్, సులేమాన్, దుబ్బ అనిల్, పందుల వీరేశం, ఇరిగి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పారిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**తిరుమలగిరి ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** ఇంటి నుండి తల్లిదండ్రులకు చెప్పకుండా పారిపోయిన బాలుడిని పోలీసులు తిరిగి గంటలోపే వారికి అప్పగించిన సంఘటన తిరుమలగిరిలో జరిగింది ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్కే నజీర్ పాషా( 15) తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతుండగా, రెండు రోజుల సెలవు కావడంతో ఈరోజు ఫోన్ తో చెప్పా పెట్టకుండా పారిపోయాదు వెంటనే తల్లిదండ్రులు తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నాగరం సిఐ రఘువీర్ రెడ్డి ఆదేశానుసారం పోలీసులు ఫోన్ నెంబర్ ఆధారంగా లొకేషన్ గుర్తించి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపల్ కేంద్రంలో బాలుడిని గుర్తించి పట్టుకున్నారు వెంటనే తల్లిదండ్రులకు అప్పగించడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు బాలుడిని పట్టుకున్న తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బి. హరిబాబును సీఐ అభినందించారు

## మునిపంపుల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గాదె ప్రభాకర్, చింత మునిశ్వర్**



**రామన్నపేట జనవరి 3 ప్రజా జ్యోతి**ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈనెల 7న హైదరాబాద్లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు నోముల చిరంజివి మాదిగ అన్నారు. మంగళవారం మునిపంపుల గ్రామంలో ఎమ్మార్పీఎస్ సమావేశం గాదె కృష్ణ డీలర్, గాదె కృష్ణ, బూడిద యాదయ్య, మేడి ముకుందాం అధ్యక్షతన సమావేశం నిర్వహించి ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాదె ప్రభాకర్ ఉపాధ్యక్షులుగా చింత మునిశ్వర్ , కార్యదర్శిగా బూడిద మహాలింగం, సహాయ కార్యదర్శిగా యాదాసు రాములు, కోశాధికారిగా బూడిద కిరణ్, కమిటీ గౌరవ అధ్యక్షులుగా మేకల ముత్యాలు కమిటీ సభ్యులుగా నెంబర్ యాదయ్య వస్తుపుల ఎల్లయ్య మేకల అశోక్ బూడిద ముత్యాలు గంటపాక లింగయ్యను ఎన్నుకోవడం జరిగింది